ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 170

శుక్రవారం 20 డిసెంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## టీమిండియా బ్యాక్ బోన్ అశ్విన్

- అశ్విన్ అంకితభావంగల క్రికెటర్
- సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్



07



03

మార్చి 21 నుంచి

## పదో తరగతి పరీక్షలు

- ఏప్రిల్ 4 వరకు ఎగ్జామ్స్
- ఎస్సెస్సీ బోర్డు ప్రకటన
- టైం టేబుల్ విడుదల



02

## మాజీ సీఎస్ సోమేశ్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

- పిలిచిన వెంటనే రాకపోవడంపై చైర్మన్ ఆగ్రహం
- కాళేశ్వరంపై సోమేశ్, స్మితకు ప్రశ్నల వర్షం
- ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదంటూ దాటవేత

## వైద్య రంగంలో అద్భుతం

క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి
వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా
ఫ్రీగా పంపిణీ
చేయాలని నిర్ణయం!
జనవరిలో రష్యన్ మార్కెట్‌లో
అందుబాటులోకి

# అవినీతి అక్రమాలను వెలికి తీస్తాం

## ఓఆర్ఆర్‌పై సిట్

ఆయాచితంగా, అప్పనంగా ఎవరికో అప్పగించారు

విచారణ జరపాలని
హరీశ్‌రావు కోరడం అభినందనీయం
మంత్రివర్గంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తాం
హైదరాబాద్ విశ్వనగరం క్రెడిట్‌కాంగ్రెస్‌కే దక్కుతుంది
అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన



**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై సిట్‌ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో ఔటర్‌రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఔటర్‌రింగ్ రోడ్డును ఆయాచితంగా, అప్పనంగా ఎవరికో అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. లీజ్ మీద విచారణ జరపాలని హరీశ్‌రావు కోరటం అభినందనీయమన్నారు. టెండర్లపై విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం వెల్లడించారు. మంత్రివర్గంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తామని తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో

మిగతా 2 లో



## వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

03

- ఆర్థికస్థితిపై చర్చ పట్ల విపక్షాల అసహనం
- సమాచారం లేకుండా చర్చ పెట్టారని ఆక్షేపణ
- విపక్షాల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



# కేటీఆర్‌పై ఏసీబీ కేసు

## ఈ-కార్ రేసింగ్ కేసులో ఏ1గా..

- కేసులో ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్
- అనుమతులు లేకుండా రూ. 55 కోట్లు చెల్లించినట్లు ఆరోపణ
- కేటీఆర్ కు నోటీసులు ఇచ్చి, విచారణకు పిలిచే అవకాశం

02

### ఈ రేసులో నా తప్పు లేదు

- కేసును ఎదుర్కొంటా
- రేవంత్‌ది శాడిస్టు మెంటాలిటీ
- ఏసీబీ కేసు నమోదుపై కేటీఆర్ వ్యాఖ్యలు

## ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- డబ్బులు చెల్లించలేదని నిరూపిస్తారా? లేక మీరు రాజీనామా చేస్తారా?
- కాంగ్రెస్‌అప్పులను మాపై రుద్దుతున్నారు..
- వచ్చే ఐదేండ్లలో ఎంత చేస్తారు?
- భట్టి విక్రమార్కకు హరీశ్‌రావు సవాల్




02

## బీఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక..

- తాము చేసిన అప్పుల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
- ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటీ సిఎం భట్టి
- అప్పులపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

04





## అంబేద్కర్ మాకు దేవుడికన్నా ఎక్కువే..

- టీపీసీసీ చీఫ్‌మహేశ్‌కుమార్‌గౌడ్
- అసెంబ్లీ ఎదుట కాంగ్రెస్‌నేతల ధర్నా
- అమిత్‌షా వ్యాఖ్యలపై మండిపాటు

02

# పార్లమెంట్ వద్ద గందరగోళం

### బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల తోపులాట

- ఇద్దరు బీజేపీ ఎంపీలకు గాయాలు
- చికిత్స కోసం దవాఖానకు తరలింపు
- ఫోన్‌లో పరామర్శించిన పీఎం మోదీ
- రాహుల్‌గాంధీ నెట్టేశారని ఆరోపణలు
- మమ్మల్ని లోనికి వెళ్లనీయలేదు: రాహుల్
- తమను కావాలనే అడ్డుకున్నారని వ్యాఖ్య
- నన్ను బీజేపీ ఎంపీలు తోసేశారు: ఖర్గే
- అమిత్‌షా వ్యాఖ్యలపై లోక్‌సభలో దుమారం




**న్యూఢిల్లీ, రోమింగ్ న్యూస్:** పార్లమెంట్‌వద్ద గురువారం గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్షాల మధ్య అంబేద్కర్ అంశం మరింత రాజుకుంది. పార్లమెంటు ఆవరణలో ఇరుపక్షాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఒడిశా బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి గాయపడడం వివాదాస్పదమైంది. ఒక ఎంపీని రాహుల్ గాంధీ నెట్టివేశారని.. ఆ ఎంపీ ఒక్క ఉదుటున తనపై పడడంతో తాను కింద పడ్డానని సారంగి చెప్పారు. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. బీజేపీ ఎంపీలను మోదీ ఫోన్‌లో పరామర్శించారు. అయితే లోపలికి వెళ్తుంటే తనను, ఖర్గేను బీజేపీ ఎంపీలు నెట్టేశారని రాహుల్ గాంధీ చెప్పారు. కాగా, గందరగోళ సమయంలో రాహుల్ తనను అసౌకర్యానికి గురిచేసినట్లు బీజేపీ ఎంపీ ఫంగ్నోన్ కొన్యాక్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బీజేపీ ఎంపీలు నెట్టివేయడం వల్ల.. తాను కూడా కింద కూలినట్లు కాంగ్రెస్ ఎంపీ, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే ఆరోపించారు.

మిగతా 2 లో

# జమ్మూకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు
- నేలకొరిగిన ఐదుగురు ఉగ్రవాదులు
- ఇద్దరు ఆర్మీ సిబ్బందికి గాయాలు



**శ్రీనగర్, డిసెంబర్ 19 :** జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు టెర్రరిస్టులు హతమయ్యారు. కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందడంతో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా

మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
20 డిసెంబర్
2024





# అవినీతి అక్రమాలను వెలికి తీస్తాం



హైదరాబాద్, డిసెంబర్ 19 : ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్‌పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఈ-కార్ రేసింగ్ కేసులో
# ఏ1గా కేటీఆర్

**తెలంగాణ రాజకీయాల్లో అతిపెద్ద సంచలనం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదైంది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ కింద కేటీఆర్ మీద ఏసీబీ కేసు నమోదు చేసింది. 13(1)ఏ, 13(2) పీసీ యాక్ట్ కింద ఏసీబీ కేసులు నమోదు చేసింది. వాటితో పాటు 409, 120బీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసింది. మొత్తంగా నాలుగు సెక్షన్ల కింద కేటీఆర్‌పై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ఫార్ముల్ ఈ- రేసింగ్ కేసులో.. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎస్ రెడ్డిగా ఏసీబీ పేర్కొంది.**

హైదరాబాద్, డిసెంబర్19: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్ లో కేటీఆర్ పై కేసు నమోదయింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. విదేశీ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండానే రూ. 55కోట్లు చెల్లించారనే ఆరోపణలతో కేసు నమోదైంది. కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి అనుమతించాలని గత నెల గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో, కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నాలుగు రోజుల క్రితం అనుమతిని ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేసు నమోదు చేయాలంటూ మూడు రోజుల క్రితం ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లేఖ రాశారు. గవర్నర్ అనుమతిని కూడా లేఖకు జత చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. నాలుగు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేటీఆర్ పై కేసు నమోదు కావడంతో, ఆయనను అరెస్ట్ చేస్తారని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. రెండు, మూడు రోజులలో కేటీఆర్ కు నోటీసులు జారీ చేసి, విచారణకు పిలిచే అవకాశం ఉంది.

### న్యాయపరమైన చిక్కులు రాకుండా..

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఈడీ ఏసీబీ ఆఫీస్ కేంద్రంగా డైరెక్టర్ నేతృత్వంలో సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్(సీఐయూ) ఆధ్వర్యంలో ఈ కేసును దర్యాప్తు చేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఏసీబీ ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించి అరెస్టుకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. ఇక విచారణ టైమ్‌లో న్యాయపరమైన చిక్కులు రాకుండా లీగల్ ఒపీనియన్ తీసుకుందని, హైప్రొఫైల్ కేసు కావడంతో వివరాలు రహస్యంగా ఉంచుతున్నట్లు సంబంధిత వర్గాల్లో చర్చ నడుస్తున్నది. నోటీసులు ఇవ్వగానే కేటీఆర్ సహా మిగతా వాళ్లను హెడ్ క్వార్టర్స్‌లోనే ప్రశ్నించేందుకు రంగం సిద్ధం చేసిన ఏసీబీ.. దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.

# బీఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

హైదరాబాద్,డిసెంబర్19: తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 'హరీశ్‌రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చెప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుందని శ్రీధర్‌బాబు అన్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 19: మెస్ ఛార్జీలు, రైతు బీమా, వ్యవసాయ యంత్ర పరికరాలకు డబ్బులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని భట్టి విక్రమార్కకు హరీశ్‌రావు సవాల్ విసిరారు. రాష్ట్ర రుణాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఛాలెంజ్ వేస్తున్నా.. భట్టి విక్రమార్క మాటల్లో నిజాయితీ ఎంత ఉందంటే.. నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో భట్టి మాటల్లో నీతి అంత ఉంది. ఉట్టిఉట్టిగా మాట్లాడట్లేదు. రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మాట్‌లో ఇస్తాను. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధం. ఒక వేళ ఇచ్చి ఉంటే భట్టి విక్రమార్క రాజీనామా లేఖను సీదా గవర్నర్ గారికి ఇస్తారా..? అని స్పీకర్ ద్వారా హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరము రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేండ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేండ్లలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేండ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతోంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడింది. కానీ కొన్ని పాత అప్పులను కూడా ఈ ప్రభుత్వం మా ఖాతాలో వేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అప్పులను మేం చేసినట్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది రూ. 4.17 లక్షల కోట్ల అప్పు మాత్రమే. రూ. 4.17 లక్షల కోట్ల అప్పును రూ. 7 లక్షల కోట్ల అప్పు అని తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాది కాలంలోనే రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఏడాదిలో రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చే ఐదేండ్లలో ఎంత చేస్తారు..? భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ. 75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఐదుగురు టెర్రరిస్టులు హతం

మొదటి పేజీ తరువాయి

దళాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ క్రమంలో ముష్కరులు భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు చనిపోయారని ఇండియన్ ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. టెర్రరిస్టుల కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడినట్లు తెలిపింది. ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నదని పేర్కొంది. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని వెల్లడించింది. కాగా, ఈ నెల ఆరంభంలో శ్రీనగర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాది చనిపోయాడు. అతడు గగన్‌గిర్, గందేర్బల్ ప్రాంతాల్లో సాధారణ పౌరులను హత్యలతోపాటు పలు ఉగ్ర దాడుల్లో పాల్గొన్నాడని అధికారులు వెల్లడించారు.

# మాజీ సీఎస్ సోమేశ్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

- పిలిచిన వెంటనే రాకపోవడంపై ఛైర్మన్ ఆగ్రహం
- కాళేశ్వరంపై సోమేశ్, స్మితకు ప్రశ్నల వర్షం
- ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదంటూ దాటవేత

హైదరాబాద్, డిసెంబర్ 19: మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయ్యింది. పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడంపై కమిషన్ ఛైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. తరువాత బ్యారేజ్‌లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు సంధించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు కొనసాగింది. గురువారం రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పని చేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు వచ్చారు. ఓపెన్ కోర్టులో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్‌ను కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి అఫిడవిట్ తీసుకున్న కమిషన్ ఛైర్మన్.. ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు. అయితే మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. ఇరిగేషన్ సెక్రెటరీగా కొద్ది కాలమే ఉన్నానని.. చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్‌గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టా అని.. నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనా నోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయితే కమిషన్ అడిగేటువంటి ప్రశ్నలకు మాజీ సీఎస్ సూటిగా సమాధానం చెప్పలేదు. దీంతో సూటిగా సమాధానం చెప్పకపోవడంతో మాజీ సీఎస్‌పై కమిషన్ చీఫ్ సీరియస్ అయ్యారు. అడిగే ప్రశ్నలకు సూటిగా మాత్రమే సమాధానాలు చెప్పాలని సోమేశ్ కుమార్‌ను ఘోష్ హెచ్చరించారు. 'కమిషన్ ముందు హాజరయ్యారు.. డిబేట్‌కు రాలేదు అడిగిన ప్రశ్నకు స్ట్రెయిట్ ఆన్సర్ ఇవ్వాలి 'అంటూ కమిషన్ చురకలంటించింది. సీఎస్‌గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమిషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. అంతకుముందు ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించగా.. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవోల పనిచేసినప్పటికీ తన పాత్ర లిమిటెడ్‌నే అని చెప్పుకొచ్చారు. ఆనాడు నిర్మాణ సమయంలో తప్పిదాలు జరిగితే అందుకు సంబంధించిన సమాచారాన్ని సీఎంకు ఇవ్వడమే తన పని అని తెలిపారు. ఎక్కడైతే ప్రాజెక్టులు, బ్యారేజ్‌ల నిర్మాణం జరిగిందో ఆయా జిల్లాలకు కలెక్టర్లతో కోఆర్డినేట్ చేసుకోవడం, సమాచారం సేకరించడం.. సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు. తన రోల్ చాలా లిమిటెడ్ మాత్ర అనే సమాధానాన్ని కమిషన్‌కు స్మిత సబర్వాల్ చెప్పారు. రెండు రోజుల పాటు కమిషన్ విచారణ పూర్తి అయ్యింది. శుక్రవారం మరికొంత మంది అధికారులను విచారించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులకు కమిషన్ నోటీసులు ఇచ్చి.. విచారణకు పిలిచే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# మోహన్ బాబుకు షాక్

## ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, డిసెంబర్ 19 : సినీ నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడివేడి వాదనలు జరిగాయి. హత్యాయత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చాలా ప్రభావంతమైన వ్యక్తి కావడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును ప్రతివాది తరపు లాయర్ కోరారు. అరెస్ట్ భయంతో మోహన్‌బాబు దుబాయి పారిపోయారని కోర్టుకు చెప్పగా.. మోహన్‌బాబు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రవి చందర్ తన క్లయింయింట్ దుబాయి పారిపోలేదని తెలిపారు. మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మోహన్‌బాబు ఇక్కడే ఉన్నారనే విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని ఆదేశించారు. దీనిపై మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సోమవారం వరకు తన ÷–లకెయింట్‌ను అరెస్ట్ చేయకుండా ఉపశమనం కల్పించాలని కోరారు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం, అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత ముందస్తు బెయిల్‌పై తీర్పు వెల్లడిస్తామని పేర్కొంది. సోమవారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.

| పది పరీక్షల టైం టేబుల్ ఇదే.. |
|---|
| మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్ |
| మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్ |
| మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్) |
| మార్చి 26(బుధవారం) గణితం |
| మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్) |
| మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్) |
| ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్ |
| ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1 |
| ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2 |





# ట్రస్మా సభ్యులారా...
# నిష్పాక్షికంగా 29న ఓటేయండి







**ట్రస్మా కేర్ టేకింగ్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ పిలుపు**

**సెలక్షన్ వద్దు ఎలక్షన్‌తో సత్తా చాటుదాం**

**ఎన్నో అవమానాలు భరిస్తున్నాం: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు**

**కోట్లకు వారసున్ని రూపాయి తినలేదు: కోశాధికారి రాఘవేందర్ రెడ్డి**

**మధన్న మీ వెంటే మేమున్నాం యాదాద్రి జిల్లా కరస్పాండెంట్స్**



భువనగిరి, రోమింగ్ న్యూస్: ట్రస్మా లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పారదర్శకంగా ఇంట్లో నుంచే ఈ నెల 29న ఉపయోగించుకునే అద్భుతమైన అవకాశాన్ని ఈసారి కల్పించినట్లు ట్రస్మా కేర్ టేకింగ్ ప్రెసిడెంట్ సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ రావు, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డిలు వెల్లడించారు. గురువారం భువనగిరిలో జరిగిన ట్రస్మా ఎన్నికల అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ట్రస్మాలో సభ్యత్వం పొందిన 5000 పై చిలుకు సభ్యులు తమ ఓటు హక్కును అద్భుతమైన టెక్నాలజీతో ఇంట్లో నుంచి ఓటు హక్కును ఈనెల 29న తమ రిజిస్టర్ మొబైల్ నెంబర్ నుంచి ఉపయోగించుకునే అవకాశం కలిగించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి తమ యొక్క రిజిస్టర్ నంబర్ నుంచి ఓటు వేసే సదుపాయం కల్పించామని చెప్పారు. ఒకరు ఒకేసారి ఓటేసే అవకాశం ఉంటుందని చెప్పారు. గతంలోనే ప్రతి ఒక్క కరస్పాండెంట్ కు సంబంధించిన వారి మొబైల్ నెంబర్ పైన వారికి ఐడి కార్డులు అందజేశామని దానివల్ల ఇలాంటి ఓటు వేసే అవకాశాన్ని కల్పించడం సులభతరమైందని స్పష్టం చేశారు. దీనివల్ల సమయంతో పాటు ఎక్కడున్నా ఓటు వేసే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఎక్కువ మంది ఓటు హక్కును వినియోగించుకోవడం వల్ల ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటేశామన్న సంతృప్తి ప్రతి ఒక్కరికి కలుగుతుందని చెప్పారు.

## సెలక్షన్ వద్దు ఎలక్షన్ ముద్దు

సెలెక్షన్ పద్ధతిని వదిలేసి ఎలక్షన్ పద్ధతిలో పాలకవర్గం ఎన్నికైతే పారదర్శకంగా పవర్ ఫుల్ గా పని చేసే అవగాహన అవకాశం కలుగుతుందని వారు చెప్పారు. ఓటు ఎలా వేయాలన్న విషయంపై సమగ్రంగా తమ వెంట వచ్చిన టెక్నికల్ బృందంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని కరస్పాండెంట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పది నెలల కాలంలో బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. వేలాదిమంది ఉపాధ్యాయులకు తమ ప్రావీణ్యాన్ని పెంచుకోవడానికి శిక్షణ ఇచ్చామని చెప్పారు. రాష్ట్రం నలుమూలల ఈ కార్యక్రమం ఒక ఉద్యమం లాగా చేపట్టడం వల్ల నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి అనుగుణంగా ఉపాధ్యాయులను తీర్చిదిద్దే అద్భుతమైన అవకాశం కలిగిందని చెప్పారు. ఎన్నో ప్రైవేట్ స్కూల్స్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నాయన్నారు. ప్రావీణ్యాన్ని పెంచుకోవడం వల్ల సమర్థత పెరిగి బోధనా నైపుణ్యాలు అభివృద్ధి చెందినట్లు ఆయన వివరించారు. ఉపాధ్యాయులంతా ఈ భావనతో శిక్షణ ముగించుకుని వెళ్లారని వివరించారు. టెక్నాలజీని అనుసంధానం చేసుకొని బోధన చేయాల్సిన అవసరాన్ని ఈ శిక్షణలో నేర్పించామన్నారు. అదేవిధంగా బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి గా పని చేసిన బుర్ర వెంకటేశం, ఇతర విద్యాశాఖ అధికారులతో అనేక దఫాలుగా సమావేశమై బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ సమస్యల పైన వారికి అవగాహన కల్పించామని చెప్పారు. కొత్తగా ఏర్పడిన విద్యా కమిషన్ సభ్యులను కూడా కలిసి బడ్జెట్ ప్రైవేట్ స్కూల్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను... బడ్జెట్ స్కూల్స్ వల్ల పట్టణాల్లోని బస్తీ, గ్రామీణ ప్రాంత బడ్జెట్ స్కూల్స్ విద్యార్థులు పొందుతున్న అవకాశాలను వివరించామని చెప్పారు. ఇవన్నీ చేయడానికి ఈ కాలాన్ని ఉపయోగించుకున్నామని చెప్పారు. తాము తిరిగి రెండేళ్ల కాలం కోసం అధ్యక్ష, కార్యదర్శులకు, కోశాధికారి పదవులకు పోటీపడుతున్న విషయాన్ని వారు వివరించారు.

## మధన్న మీ వెంటే మేమున్నాం యాదాద్రి జిల్లా కరస్పాండెంట్స్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రశ్నలు సభ్యత్వం పొందిన కరస్పాండెంట్లంతా సాధుల మధుసూదన్ టీం తో ఉన్నామని స్పష్టం చేశారు ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా అధ్యక్షులు ఈ అచ్చయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కోశాధికారి జయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్, బండి రాజుల శంకర్, ఐలేని రాంరెడ్డి తదితరులు మాట్లాడుతూ పది నెలల కాలంలో మధుసూదన్, రమేష్ రావు, రాఘవేంద్ర రెడ్డిలు కరస్పాండెంట్లకు అవసరమైన అనేక కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధికి పాటుపడ్డారని ప్రశంసించారు. అందువల్ల ఈ టీం తోటే ఉండేందుకు వారు ఏకగ్రీవంగా తీర్మానించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి కరస్పాండెంట్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేసేందుకు ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలని వారు సందర్భంగా సూచించారు.

## ఎన్నో అవమానాలు భరిస్తున్నాం: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు

చీఫ్ అడ్వైజర్ శేఖర్ రావు బృందం సృష్టిస్తున్న సమస్యల వల్ల అనేక అవమానాలను భరిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ రావు తెలిపారు. అనేక అవమానాలు భరించే పరిస్థితిని తీసుకొచ్చారని చెప్పారు. బద్నాం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రస్మా అకౌంట్ నుంచి నయా పైసా వాడుకోలేదని వారు స్పష్టం చేశారు. తాము ఈ పది నెలల కాలంలో ప్రతిక్షణం బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ ప్రగతి కోసం పాటుపడ్డామని చెప్పారు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసాం... దేవాదాయ శాఖ మంత్రిని కలిసాం... సమస్యలను వివరించాం... అందువల్లనే ప్రశాంతంగా ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.

## కోట్లకు వారసున్ని రూపాయి తినలేదు: కోశాధికారి రాఘవేందర్ రెడ్డి

తను స్వతహాగా కోట్ల రూపాయల ఆస్తికి వారసుండని అలాంటి నేను ట్రస్మాలో ఉన్న 75 లక్షల రూపాయలలో 35 లక్షలు ఏ విధంగా డ్రా చేసి ఖర్చు చేస్తామని ఆయన సూటిగా ప్రశ్నించారు. మేము చేసినదల్లా ఎక్కువ వడ్డీ వస్తుందని ఇతర బ్యాంకులో ఖాతా ఓపెన్ చేసి దాంట్లో ఫిక్స్ డిపాజిట్ చేశామని స్పష్టం చేశారు. ఈ విషయమై ఎప్పుడైనా... ఎక్కడైనా... ఓపెన్ చాలెంజ్ కి సిద్ధంగా ఉన్నామని, ఎక్కడైనా నిరూపించేందుకు తను వస్తానని ఆయన సవాల్ విసిరారు. కానీ శేఖర్ రావు యాదగిరి వాడుకున్న 10 లక్షల రూపాయలపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. డబ్బులు వాడుకునేది ఒకరు... నిజాయితీగా డబ్బులను కాపాడిన మమ్మల్ని బద్నాం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్ గౌడ్, సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 29 జరిగే ఓటింగ్ లో పాల్గొని తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ అభివృద్ధి కోసం తాము 30 ఏళ్లుగా అనేక పోరాటాలు చేస్తున్నామని, ఈ 10 నెలల కాలంలో అనేక మంచి కార్యక్రమాలను మధుసూదన్ రావు బృందం చేసిందని వారు ఈ సందర్భంగా ఉదాహరించారు. తామెప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని, బడ్జెట్ స్కూల్ సంక్షేమం కోసం కృషి చేస్తూ వస్తున్నామని వెల్లడించారు.

వుడా మాజీ చైర్మన్ సుందర్ మాట్లాడుతూ తాను 30 ఏళ్ల నుంచి విద్యా ప్రపంచంలో ఉన్నానని తాను వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి పోటీలో ఉన్నానని ఓటేసి గెలిపించాలని కోరారు.







ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
20 డిసెంబర్
2024



# ప్రజా పాలనలో సాకారం కానున్న రైతుల దశాబ్దపు కల

**ధర్మారెడ్డి ,పిల్లాయిపల్లి కాల్వలకు 210.2 కోట్ల రూపాయలు మంజూరు పట్ల హర్షం...**

**గతంలో 320 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే వేముల వీరేశందే**

**ఎమ్మెల్యేను కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నిధుల మంజూరుతో ఉమ్మడి జిల్లాలో బీడు భూములు సాగులోకి**

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు నాయకులు**



రామన్నపేట డిసెంబర్ 19: ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 2,10.2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించడం తో రైతుల దశాబ్దపు కాల చిరకాల కోరిక ప్రజాపాలన ప్రభుత్వంలో పూర్తికానుందని పిసిసి మాజీ కార్యదర్శి గోదాసు పృధ్వీరాజ్ అన్నారు. రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రైతులను రాజుగా చూడాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. రైతుల బాధలను గుర్తించి గతంలో 350 కోట్ల రూపాయలు, నేడు 210 .2కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత రైతు బాంధవుడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దే అన్నారు. ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాలువలకు నిధులు మంజూరు చేయించడంతో ఉమ్మడి జిల్లాలోని బీడు భూములు సాగులోకి రానున్నాయని తెలిపారు. కాలువల ఆధునీకరణ పనులు సంవత్సర కాలంలో పూర్తి అవుతాయని వారు

తెలిపారు. సాగునీటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇందుకోసం మూసీ ఆధారిత కాలువలకు నిధులు మంజూరు చేయడమే నిదర్శనం అన్నారు. ఈ నిధులతో కాలువల బెడ్ వెడల్పు పెంచడం, గైడ్వాల్స్ నిర్మాణం, భూసేకరణ చేపట్ట నున్నట్లు వారు తెలిపారు. 50 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్న కాల్వ ఆకృతిని 208 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా కాల్వ ఆకృతిని పెంచనున్నారని తెలిపారు. దీంతో పాటు కల్వర్టుల నిర్మాణం , భూసేకరణకు రైతులకు డబ్బులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీంతో కొన్ని వందల గ్రామాలు వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయని అన్నారు.

# జనగామలో చెరువులు నింపండి

**దేవాదుల పనుల కోసం రూ.178కోట్లు కేటాయించండి**

**అసెంబ్లీలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



జనగామ, డిసెంబర్ 19: (రోమింగ్ న్యూస్) జనగామ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని దీని కొరకు నాలుగు పంపులు ఆన్ చేసి చెరువులు నింపాలని, అసంపూర్తిగా ఉన్న దేవాదుల పనులను వెంటనే పూర్తి చేయాలంటూ జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేశారు. తద్వారా జనగామ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది అని అసెంబ్లీలో స్పీకర్ ద్వారా మంత్రికి ఎమ్మెల్యే పల్లా విజ్ఞప్తి చేశారు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.178 కోట్లు కేటాయించండి..499ఎకరాలకు మీరు ప్రొక్యూర్ చేసినట్ల యితే మాతో పాటు కింద ఉన్న ఆలేరుకు పూర్తిగా నీళ్లు వస్తాయి..మంజూరై ఉన్నది.. వెంటనే రిలీజ్ చేసి పనులు ప్రారంభించండి..జనగామ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని గురువారం అసెంబ్లీలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పీకర్ ద్వారా మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ..తపాస్ పల్లి రిజర్వాయర్ 4మోటర్లు అన్ చేసి చెరువులు నింపాలి..నియోజకవర్గ ప్రజల తరపున చేతులు విజ్ఞప్తి చేస్తున్నా అంటూ మాట్లాడారు ఇంతకుముందు ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన భువనగిరి పార్లమెంట్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సమావేశం ఏర్పాటు చేసి ఏమి రిక్యూర్మెంట్స్ ఉన్నాయో మమ్మల్ని అడిగారు..ఆనాడే వారికి సమస్యలను తెలియచేసాను..

జనగామ నియోజకవర్గంలోనే దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఎక్కువ భాగం వస్తది..మంత్రికి ఆరోజు మిగిలిపోయినా ప్యాకేజి ఎనిమిదిలో, ప్యాకేజీ ఏడులో, ప్యాకేజీ రెండులో సంబంధించి కొద్దిగా భూమి దారి దాపుగా 3400 ఎకరాల్లో 2972 ఎకరాలు ఆల్రెడీ ప్రొక్యూర్ చేశారని ఆయన అన్నారు. అలాగే 430ప్యాకేజి 8లో ఉన్నది...ప్యాకేజి 7లో 36 ఎకరాలు, ప్యాకేజీ2లో 33మొత్తంగా చూస్తే 499 ఎకరాలు మనం ప్రొక్యూర్ చేసుకోవాలి..దీనికి సంబంధించిన రూ.178 కోట్లు తమరికి నా వినతి రూపంలో ఆ రోజే విన్నవించుకున్నా అని పేర్కొంటూ , ఇవి కేటాయించినట్లయితే మాకు, మా కింద ఆలేరు సంబంధించిన వాళ్ళకు కూడా లాభం జరుగుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంత క్రితం బీర్ల ఐలయ్య మొత్తం కూడా మా తపాస్పల్లి ఓపెన్ చేసి నీళ్లు తీసుకుపోయారు. మా జనగామ నియోజకవర్గంలోనే దారిదాపుగా 484చెరువులు ఉంటాయి. ఆ చెరువులు పూర్తిగా నిండాలంటే కొద్దిగా భూసేకరణతో పాటు నిధులు ఇచ్చినట్లయితే మాకు, ఆలేరు సంబంధించిన పైన 2 మండలాల్లో కూడా నీళ్లు కలిపి తీసుకోవోచ్చు అంటూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వివరించారు మాకు పూర్తిగా నిండకుండా వాళ్ళు తీసుకపోయేసరికి వాళ్లకు మాకు ఘర్షణ వైఖరి వస్తుంది..కావున దయచేసి 499ఎకరాలకు సంబందించిన 178కోట్లు కేటాయించినట్లయితే మిగిలిన కాలువలు చేసుకుంటాం.. ఇవాళ 484 చెరువులకు సంబంధించిన సిస్టమ్ మొత్తం కూడా నింపడానికి సిద్ధంగా ఉన్నది.. ధర్మసాగర్ నుంచి గండిరామారం తర్వాత తపాస్ పల్లి మొత్తం రిజర్వాయరులు నింపుకుంటే ఇవాళ ఈ యాసంగికి సంబంధించిన ఈ చెరువులకు నీళ్లు తప్పకుండ వస్తాయి.. అ సిస్టమ్ రెడీగా ఉన్నా అక్కడున్న అధికారులు కూడా ఏమీ చర్యలు తీసుకోవట్లేదు అంటూ ఆయన బాధను వ్యక్తం చేశారు . నాలుగు పంపులు ఉంటే ఒక పంపు సగం రోజై ఆన్ చేస్తున్నారు అని కాబట్టి దయచేసి అన్నీ పంపులను ఆన్ చేపిస్తే 484చెరువులో మెజారిటీ చెరువులు నిండుతాయి అంటూ ఆయన రైతులకు లాభం జరిగే అనేక సూచనలు అసెంబ్లీ సాక్షిగా చేశారు.

## జనగామ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



జనగామ, డిసెంబర్ 19: (రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా జనగామ మండలం గాను పాడు గ్రామం సమీపం లో గల కొర్ర తండా వద్ద గురువారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో ఒక యువకుడు ఒక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. దారిన వెళ్తున్న నవీన్ అనే 30 సంవత్సరాల యువకున్ని ఏదో ఒక భారీ వాహనం ఢీకొనడం వల్లనే యువకుడు మృతి చెందినట్లు బీభత్సంగా ఉన్న యువకులు దేహాన్ని చూసిన వారు చెబుతున్నారు . అంతేగాని ఇది వాహనం ఢీకొన్నది ఎలా జరిగింది అన్న విషయాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు ఎవరు లేకపోవడంతో పూర్తి వివరాలు ఎవరు చెప్పలేకపోతున్నారు. జనగామ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు జరిగిన సంఘటన వివరాలు సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతానికి మృతి చెందిన యువకుని పేరు నవీన్ గా మాత్రమే తెలుస్తుంది ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఐ (ఎంఎల్) ఎన్ డిఆర్**




ఆలేరు, రోమింగ్ న్యూస్: యాదాద్రి భువనగిరి,జిల్లా ఆలేరు మండల కేంద్రంలో సిపిఐ ఎన్. డీ.ఆర్ జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జన్నె మల్లేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కోమటిరెడ్డి అనంతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దాటినప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. టెక్నికల్ సమస్య ఉన్న రైతులకు రుణమాఫీ, కౌలురైతు హామీ,ఆటో కార్మికుల హామీ, ఇందిరమ్మ ఇండ్లు,ఉద్యోగాల భర్తీ,పెన్షన్ హామీ తదితర హామీలన్నీ అమలుగాకనే మిగిలాయి,వీటిని వెంటనే అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు.లేనియెడల బి.ఆర్.ఎస్ కి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య లు మాట్లాడగా పార్టీ,ప్రజాసంఘాల నాయకులు వరలక్ష్మి, బాలమల్లేష్, చంద్రయ్య రాజయ్య, కరుణాకర్, నాగరాజు, శ్రవణ్ , గణేష్, ప్రశాంత్,యాదయ్య, లక్ష్మయ్య, లక్ష్మి నర్సయ్యలు పాల్గొన్నారు.

# సినిమా-రాజకీయం.. ఏం జరుగుతోంది?

ప్రజలు సినిమాని విపరీతంగా ప్రేమిస్తారు. హీరోలను ఆరాధిస్తారు. ఒకప్పుడు దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు మద్రాస్ కేంద్రంగా ఉండేది. కేవలం సినీ తారలను చూసేందుకే తెలుగు టూరిస్టులు మద్రాసు వెళ్లేవారు. ఎన్టి రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు వంటి అగ్రనటులు ..వాణిశ్రీ, జయసుధ, జయప్రద,శ్రీదేవి, అంతకు ముందు తరంలో సావిత్రి, జమున, కృష్ణ కుమారి వంటి తారలను చూడకుండా వచ్చేవారు కాదు. ప్రతి రోజు ఉదయం నిర్ణీత సమయంలో తారలు తమ బాల్కనీ నుండి అభిమానులకు దర్శనం ఇస్తుండేవారు. కాసేపు వారితో ముచ్చటించేవారు. మొదటి నుంచీ సినీ ప్రేక్షకులకు నటీనటుల పట్ల ఆరాధ్య భావన ఉంది. అభిమాన సంఘాల హడావుడి సంగతి సరేసరి. అయితే అప్పట్లో నిర్మాత దర్శకులు సామాజిక స్పృహ,

సామాజి బాధ్యతతో సమకాలీన అంశాలు ఇతివృత్తంగా సినిమాలు తీసేవారు. అలాగు ఇంటిల్లిపాది చూడదగిన కుటుంబ కథా చిత్రాలు, కామెడీ మూవీస్ ఎక్కువగా వచ్చేవి. హీరోలు కూడా అలాంటి కథలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. అయితే ఇప్పుడు అది లోపించింది. నటులుగా తమకు సమాజంపై బాధ్యత ఉంటుందని భావించే సినీతరం తగ్గిపోయింది. తప్పు పనులు చేయకూడదు, చేస్తే వాటి ప్రభావం తమ వ్యక్తిత్వంపై, సినీప్రస్థానంపై పడుతుందనే ఆలోచన,

భయం ఇప్పటి సినిమావాళ్లలో తక్కువగా ఉంది.సినిమాల్లో వ్యాపారధోరణి పెరిగి ప్రేక్షకులు, అభిమానులను సినిమా విజయానికి, రాబడికి వాడుకోవటం జరుగుతోంది. నేటి సినిమావాళ్లు ప్రజలకు ఇచ్చేదేమీ లేకున్నా, జనం సొమ్ముతో బ్జడెట్ను ఎలా రాబట్టుకోవాలో అనే ఆలోచనే వారికి ప్రధానమైంది. ఇలా క్రమంగా పాత విలువలకు దూరమవుతూ సినీజీవులు రకరకాల సమస్యలను సృష్టిస్తున్న ఉదంతాలు

మధ్య వరుస కడుతున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఉత్పన్నమైన కొన్ని సంఘటనలు రాజకీయ దుమారాన్నికూడా రేపాయి. సాధారణంగా రాజకీయ పార్టీలు సినిమావాళ్లతో మంచి సంబంధాలనే నెరుపుతుంటాయి. ఎన్నికల ప్రచారానికి వాడుకోవచ్చని మర్యాద ఇస్తుంటారు. అయితే ఈ మధ్య లోబ్జడెట్ సినిమాలు పెరిగి పెద్దనటుల సినిమాలు తగ్గిపోతున్నాయి. పాన్ ఇండియా సినిమాలపై పెట్టిన డబ్బు కోసం యువతను ఆకర్షించే పనిలోపడి పరిశ్రమ కుటుంబ ప్రేక్షకులకు దూరమవుతోంది. దీనివల్ల సినిమావాళ్లపై రాజకీయ పార్టీలకు గురి కూడా తగ్గిపోతోంది. వారిని ప్రత్యేకంగా చూడాలనే అవసరం కూడా ఇప్పుడు కానరావడం లేదు. దీనికి కారణం సినిమావాళ్ల తీరే ప్రధానమని చెప్పవచ్చు. తమ హీరోలను ఏమైనా అంటే ఊరుకొనేది లేదు అనే వీరాభిమాన ప్రేక్షకులు కూడా కరువవుతున్నారు. ఈ మధ్య హీరో నాగార్జున ఫంక్షన్ హాల్ను హైడ్రా యంత్రాలు నిట్టనిలువునా కూల్చేసినా అడిగేనాథుడే లేకుండాపోయాడు. తప్పు ఆయనదా కాదా అనే విషయం పక్కనపెడితే ప్రముఖ హీరోగా పేరు, గుర్తింపు ఉన్నా ఆయన్ని తాకడానికి ప్రభుత్వం వెనుకాడలేదు. పైగా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు బయలుదేరిన ఆ ప్రభుత్వ సంస్థ ఏకంగా నాగార్జున షెడ్ల నేలమట్టంతోనే తన పనికి శ్రీకారం చుట్టింది. చెరువు ఒడ్డుపై 2010లో నిర్మించిన ఈ కట్టడం కోర్టు స్టేపై కొనసాగి 14 ఏళ్ల తర్వాత ఆగస్టు 24 న కూల్చివేతకు గురైంది. ఈ చర్యతో సినిమావాళ్లంటే గొప్పేమీ కాదని ప్రభుత్వం

చేతల ద్వారా రుజువు చేసింది. మామూలు మనుషులకు, సినిమావాళ్లకు తేడా ఏమి లేదని మొత్తం సినీ పరిశ్రమకే రేవంత్ సర్కారు షాకిచ్చింది. దెబ్బ మీద దెబ్బగా నాగార్జున కుటుంబాన్ని మంత్రి కొండా సురేఖ వార్తల్లోకి లాగారు. నాగార్జున కొడుకు విడాకుల విషయంలో కెటిఆర్ ప్రమేయం ఉందంటూ ఆవిడ సినీరంగానికి, రాజకీయాలకు కొత్త ముడివేశారు.సినీ పరిశ్రమ యావత్తు మంత్రి మాటల పట్ల మూకుమ్మడిగా తీవ్ర అభ్యంతరం తెలపగా చిన్న మాటతో ఆమె కథ ముగించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని కెటిఆర్ కోర్టుకు వెళ్లారు. కానీ నాగార్జున పరివారం మాత్రం ఇది ఇంతటితో ఆగితే చాలనుకున్నారు. ప్రభుత్వంలో ఉన్న ఒక మహిళా మంత్రితో యుద్ధానికి దిగితే మరింత చిక్కుల పాలవడమే అని వారు అనుకున్నారేమో. ఇలా ఘనమైన అక్కినేని వారసత్వం తల దించుకోక తప్పలేదు. నటుడు మోహన్ బాబు ఇటీవల ఒక టివి ఛానల్ రిపోర్టర్పై దాడి చేసిన విషయం తెలిసిందే కదా. 2007లో ఆయనకు పద్మశ్రీ అవార్డు వచ్చింది. 1995 -2000 మధ్య కాలంలో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1993 నుండి ఓ విద్యాసంస్థను నడుపుతున్నారు.అలాంటి వ్యక్తి విలువలన్నీ మరచి తీవ్ర ఆవేశంతో ఛానల్ మైకును లాక్కొని విలేకరి తలపై తీవ్రంగా కొట్టిన దృశ్యాలు అందరు చూశారు. 72 ఏళ్ల వయసులో సహనం, సంయమనాన్ని మరిచిన ఆయన ఈ దుశ్చర్యతో తీవ్ర విమర్శను ఎదుర్కోక తప్పలేదు. విలేకరులు రో÷-డడెక్కి ఆందోళన చేశారు. కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. 'మోహన్ బాబు పరారీ -పోలీసు బృందాల గాలింపు' అని టివి స్క్రోలింగ్స్ వచ్చాయి. ఐదు రోజుల తర్వాత ఆయన దిగి వచ్చి హాస్పిటల్కు వెళ్లి ఆ విలేకరి ముందు పశ్చాత్తాపం ప్రకటించక తప్పలేదు. ఇక ఇప్పుడు ఫోకస్ అంతా అల్లు అర్జున్పై పడింది. పుష్ప 2

ప్రీమియర్ షోకు వచ్చిన ఓ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. హీరో అల్లు అర్జున్ రాకతో ఏర్పడ్డ తొక్కిసలాటలో ఇల్లాలు చనిపోగా, ఓ బాలుడు చావు బతుకుల్లో ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల్లో అల్లు అర్జున్ పేరు కూడా చేర్చారు.13వ తేదీన ఆయనను పోలీసులు అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు తరలించగా అదే రోజు సాయంత్రం మధ్యంతర బెయిల్ లభించింది.14 ఉదయం విడుదలై ఇంటికి చేరుకున్నారు. విషాదంలో ఉన్న కుటుంబాన్ని హీరో పరామర్శించకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు ఆయన అరెస్టు, విడుదలపై సినీ పరిశ్రమ చేస్తున్న సందడి అతిగా ఉందని అంటున్నారు. అయితే రకరకాల వీడియో క్లిప్పింగ్స్తో నెటిజన్లు ఈ సందర్భానికి రాజకీయ రంగు పులుముతున్నారు. సినిమా కార్యక్రమంలో అల్లు అర్జున్ తెలంగాణ ముఖ్యమంత్రి పేరును మరిచిపోయి తడబడడం ఒక వీడియోలో ఉంది. ఈ అరెస్టుతో రేవంత్ బదులు తీసుకున్నాడని చెప్పుకుంటున్నారు. సినిమా పరిశ్రమలో బలమైన ఈ కుటుంబం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను తికమక పెట్టినా ఆశ్చర్యం లేదు. అల్లు అర్జున్ అరెస్టు విడుదల చూస్తుంటే రాష్ట్రం లోపలేస్తే కేంద్రం విడిపించినట్లుంది. ఇదే కోణంలో విభేదాలు పెరగవచ్చు. ఈ సంఘటనల నేపథ్యంలో- ఫక్తు వ్యాపారంగా మారిన సినీ పరిశ్రమపై ప్రభుత్వం కఠినంగానే ఉండాలి. ప్రీమియర్ షోలు, మొదటి వారాల ప్రదర్శనల టికెట్ల ధరల పెంపు, భారీ ప్రమోషన్ ఫంక్షన్లకు అనుమతి లాంటి విషయాలను పునఃసమీక్షించాలి. పుష్ప తొక్కిసలాట తర్వాత ఇకపై స్పెషల్ షోలు, అధిక ధరలు ఉండవని మంత్రి కోమటి రెడ్డి అన్నట్లు వార్తల్లో వచ్చింది. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంటుందో లేదో చూడాలి.


ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
20 డిసెంబర్
2024





# కొడంగల్‌లో మెడికల్ కాలేజీలో వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 19** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీతో తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 35కు చేరుకోనుంది. కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం రూ.224.50 కోట్లు మంజూరు చేస్తూ.. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో హాస్టళ్లను కూడా నిర్మిస్తారు. రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500 కు పైగా డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని.. ఈ యంత్రాల మెయింటనన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. అవసరాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యంత్రాలు నడిపేందుకు అవసరమైన హెచ్ఆర్‌ను రిక్రూట్ చేస్తామన్నారు. కేన్సర్ స్క్రీనింగ్ కోసం మొబైల్ స్క్రీనింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. రీజనల్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటళ్లకు ప్రజలే యజమానులని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌తో పాటు, జిల్లాల్లోనూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. ఆ ప్రయత్నంలో భాగంగానే హైదరాబాద్‌లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న కొంతమంది సీనియర్ డాక్టర్లను జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో 90 శాతం ట్రీట్‌మెంట్ జిల్లాల్లోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# అంబేద్కర్ మాకు దేవుడికన్నా ఎక్కువే..

- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- అసెంబ్లీ ఎదుట కాంగ్రెస్ ధర్నా
- అమిత్‌షా వ్యాఖ్యలపై ఫైర్



**హైదరాబాద్, డిసెంబర్ 19** : అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్య లకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేకి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క. అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనుసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. అమిత్ షాను బర్ధరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత ఊరట కలిగినట్లు ఉంటుంది. వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని పిసిసి చీఫ్ అన్నారు. ఈ ఆందోళనలో మంత్రి పొన్నంతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కుమార్,పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అంబేద్కర్..అంబేద్కర్. . అంబేద్కర్ అని అనడం ఈ మధ్య ఫ్యాషన్ అయిపోయింది.. అంబేద్కర్ పేరు కంటే.. దేవుడి పేరు స్మరించినా స్వర్గానికి వెళ్లేవారు అంటూ రాజ్యసభలో అమిత్ చేసిన వ్యాఖ్యలు గత రెండు రోజులుగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను నిండు సభలో అమిత్ షా అవమానించారని.. ఆయన వెంటనే రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగాయి. గురువారం కూడా పార్లమెంట్ భవనం ముందు కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర పార్టీల ఎంపీల పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అంబేద్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకుని జై భీం.. జై జై భీం నినాదాలతో ఎంపీలు హోరెత్తించారు.

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్ లో మంత్రి పొన్నం మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని విమర్శించారు.అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.

# ఈ రేసులో నా తప్పు లేదు

కేసును ఎదుర్కొంటా
రేవంత్‌ది శాడిస్టు మెంటాలిటీ
ఏసీబీ కేసు నమోదుపై కేటీఆర్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 19** : ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన ఫార్ములా ఈ రేసు నిర్వహించిన అంశంలో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసుపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం రాత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం అక్రమ కేసు నమోదు చేసిందని స్పష్టం చేశారు. తాను తప్పక కేసును ఎదుర్కొంటానని.. హైదరాబాద్‌ను ప్రపంచపటంలో ఉంచడమే తాను చేసిన తప్పా? అని నిలదీశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రేవంత్ రెడ్డిది శాడిస్టు మెంటాలిటీ తప్ప ఏమీ లేదు. కుంభకోణం.. లంభకోణం అంటూ డ్రామాలు. దీనిపై అసెంబ్లీలో చర్చకు రమ్మంటే రా రారు. మంత్రివర్గంలో ఏదో చర్చలు చేస్తూ పిచ్చిపిచ్చి వేషాలు వేస్తున్నారు' అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు విషయంలో సమగ్ర వివరాలు వెల్లడించారు. చంద్రబాబు నాయుడే ఎఫ్ 1 రేసును తీసుకురావాలని ప్రయత్నాలు చేశారని గుర్తుచేశారు. లగచర్ల రైతుల ఘటనలో అరెస్టయి 37 రోజులు జైల్లో ఉండి వచ్చిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి కేటీఆర్ స్వాగతం పలికారు. లగచర్ల రైతులతోపాటు పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ లభించిన విషయం తెలిసిందే.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఏసీబీ కేసు నమోదు చేయడంతో తెలంగాణ భవన్ ముందు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాగా తెలంగాణ భవన్ వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. కేటీఆర్ అరెస్ట్ ఏ క్షణంలోనైనా ఉంటుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అక్కడి పరిసర ప్రాంతాల్లో ఆందోళన నెలకొంది.

# రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే అక్రమ కేసులు



**హైదరాబాద్,డిసెంబర్ 19** : ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలని అన్నారు. సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. 'నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, దైర్యం, ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉంటే ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి. ఫార్ములా ఈ రేస్‌లో కుంభకోణం జరిగిందని అంటున్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ.. 'మేము ఏదైనా ప్రశ్నిస్తే మమ్మల్ని దబాయించి విచారణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇదే కదా మీరు చేసేది. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు.' అని మండిపడ్డారు. అటు, ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం స్పందించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తోన్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రాజకీయ అమాయకత్వమే తప్ప మరొకటి కాదని కవిత పేర్కొన్నారు.

# బీజేపీకి రాజ్యాంగం పట్ల నమ్మకం లేదు

**అమిత్ షా వ్యాఖ్యలు దారుణం: ఎంపి చామల**



న్యూఢిల్లీ, డిసెంబర్ 19: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాజ్యసభలో అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం, గౌరవం లేదని అర్థమవుతుందని తెలిపారు. మొన్నటి రోజు రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను తాను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమిత్ షా చేసిన తప్పును కప్పి పుచ్చుకొని దేశ ప్రజలను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ పట్ల ఆమర్యాదగా మాట్లాడి బీజేపీ నాయకుల మనసులో ఏముందో వెలిబుచ్చారని అన్నారు. బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం పట్ల కూడా భక్తి లేదని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రతి దానికీ అంబేద్కర్ పేరు ప్రస్తావించడం కాంగ్రెస్‌కు ఫ్యాషన్‌గా మారిందని.. ఆయన పేరు కాకుండా దేవుడిని స్మరించుకుంటే ఏడు జన్మలు స్వర్గం లభిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్రమోదీ గట్టిగా సమర్థించారు. అంబేద్కర్ చరిత్రను తుడిచిపెట్టేందుకు ఆ పార్టీ పన్నని కుట్ర లేదని విమర్శించారు. బాబాసాహెబ్‌ను అవమానించిన ఆ పార్టీ చరిత్రను, వాస్తవాల చిట్టాను షా రాజ్యసభలో బయటపెట్టారని.. అది చూసి కాంగ్రెస్ నేతలు బిత్తరపోయారని అన్నారు. అందుకే అంబేద్కర్‌ను ఆయన అవమానించారని, కేబినెట్ నుంచి బహిష్కరించాలంటూ కొత్త నాటకాలు మొదలుపెట్టారని మండిపడ్డారు.

# రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు

**బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు వెల్లడి**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19** : రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. రాహుల్ వ్యవహార శైలిపై స్పీకర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాల నిరసిస్తూ ఎన్డీఏ ఎంపీలు శాంతియుతంగా, పార్లమెంట్‌లో నిరసన తెలిపారని గుర్తుచేశారు. గురువారం పార్లమెంట్ వేదికగా రఘునందన్‌రావు మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఇక చేతిలో రాజ్యాంగం పట్టుకుని, పక్కన దౌర్జన్యం చేసే వాళ్లను పెట్టుకొని.. సీనియర్లను, మహిళలను కూడా గౌరవించకుండా రాహుల్ గాంధీ వ్యవహరించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, ఎంపీ సారంగి గాయాలకు కారణమైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంబేద్కర్‌కు వారసులమని చెప్పే ప్రయత్నం చేస్తుందన్నారు.రెండుసార్లు అంబేద్కర్‌ని ఓడించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్‌నీ ఓడించడమే కాకుండా, తమ కుటుంబానికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చుకుందని మండిపడ్డారు. ఈ దేశ రాజ్యాంగ నిర్మాతకు అంబేద్కర్‌కు మాత్రం ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు బీఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థగా బీజేపీ సర్కార్ అభివృద్ధి చేసిందని తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడికి తాను ప్రత్యక్ష సాక్షిని అని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# వైద్య రంగంలో అద్భుతం

- క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి
- వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా
- ఫ్రీగా పంపిణీ చేయాలని నిర్ణయం!
- జనవరిలో రష్యన్ మార్కెట్‌లో అందుబాటులోకి



**గామాలియా,డిసెంబర్ 19** : క్యాన్సర్ కేసులు ఇప్పుడు ప్రతిచోటా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తేనే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఇప్పుడు రష్యా క్యాన్సర్ కోసం ప్రత్యేక వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఎంఆర్ఎంఏ ఆధారితంగా రూపొందించిన వ్యాక్సిన్ క్యాన్సర్‌తో పోరాడుతుందని రష్యా చెబుతోంది. విశేషమేమిటంటే ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తామని రష్యా ప్రకటించింది. రష్యా అభివృద్ధి చేసిన ఎంఆర్ఎంఏ ఆధారిత క్యాన్సర్ వ్యాక్సిన్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. క్యాన్సర్ వ్యాక్సిన్ విడుదలైన వెంటనే రష్యన్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. రష్యాలోని రేడియల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో క్యాన్సర్ కణితుల పెరుగుదలను నియంత్రించిందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులలో కణితులను నియంత్రించడంలో, వాటిని క్యాన్సర్ రహితంగా మార్చడంలో సహాయపడిందని గామాలియా నేషనల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఎపిడెమియాలజీ, మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్జ్‌బర్గ్ తెలిపారు. అనేక పరిశోధన సంస్థలు సమష్టి కృషితో క్యాన్సర్ వ్యాక్సిన్‌ను రూపొందించినట్టుగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. క్లీనికల్ ట్రయల్స్‌లో కణితి పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు మెటాస్టాసిస్ అంటే వ్యాధికారక ఏజెంట్‌ను నిరోధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ రోగికి క్యాన్సర్‌తో పోరాడే యాంటీబాడీని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఇది క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలతో పోరాడే ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడం ద్వారా, ఇది కణితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌తో సహా అనేక ప్రాణాంతక, ప్రమాదకరమైన కణితి కణాలకు వ్యతిరేకంగా కూడా ఈ టీకా ప్రభావవంతంగా ఉంటుందని రష్యా అంటోంది. వైద్యరంగంలో క్యాన్సర్ వ్యాక్సిన్ అనేది ఒక ప్రధాన మైలురాయి కానుంది. అనేక దేశాలు క్యాన్సర్‌తో పోరాడటానికి టీకాలు, మందులను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. రష్యా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. రష్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రకటన చేశారు. క్యాన్సర్‌తో పోరాడే వ్యాక్సిన్‌ను రష్యా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో మంచి ఫలితాలను చూపిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేయడంలో దాదాపు విజయం సాధించామని తెలిపారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి రష్యా ప్రకటన చేసింది.

# విద్యార్థికి గాయాల ఘటనలో ప్రిన్సిపాల్ సస్పెన్షన్

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19 : రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి. సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడం ఇబ్బందిగా మారడంతో ప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాలకు చేరుకున్నారు. మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశాలలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
20 డిసెంబర్
2024





## అంబేద్కర్ కేంద్రంగా

# రాజకీయ దుమారం



అగ్రవర్ణ పార్టీగా, రాజ్యాంగం అంటే గౌరవం లేని పార్టీగా ముద్రపడిన భారతీయ జనతా పార్టీ రంగు ఎట్టకేలకు బయటపెట్టుకుంది. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు హోం మంత్రి అమిత్ షా ఆరెస్సెస్ ప్రతినిధిగా మారిపోయారు. అంటూ ప్రతిపక్షాలు మాటల తూటాలను సంధిస్తున్నాయి. అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో రెండు రోజుల చర్చకు మంగళవారం ఆయన బదులిచ్చారు. ఆ సందర్భంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ అంబేద్కర్ ప్రస్తావన తెచ్చారు. 'అంబేద్కర్, అంబేద్కర్ అనడం వాళ్లకు ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అన్నిసార్లు దైవనామ స్మరణ చేస్తే కనీసం ఏడు జన్మల దాకా స్వర్గమన్నా దక్కేది' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌ను పదేపదే అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు అంబేద్కర్ పేరును ఓటుబ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. అంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అయితే అమిత్ షా చేసిన 'అంబేద్కర్ – దైవ నామస్మరణ' పోలిక తీవ్ర విమర్శలకు దారితీసింది. బుధవారం జాతీయ రాజకీయాలు వాటిచుట్టే తిరిగాయి. దీనిని కాంగ్రెస్ అవకాశంగా మార్చుకుంది. రాజ్యాంగ నిర్మాతనే గాక దేశంలోని దళితులందరినీ అమిత్ షా తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ మండిపడ్డాయి. ఆయన తక్షణం బహిరంగంగానూ, పార్లమెంటులోనూ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఓ అడుగు ముందుకేసి, షా తక్షణం రాజీనామా చేయాల్సిందే. లేదంటే ప్రధాని మోదీయే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల మోడీ ఏమాత్రం గౌరవమున్నా బుధవారం అర్ధరాత్రిలోపు ఈ పని చేయాలి అంటూ అల్టిమేటం జారీ చేశారు. అయితే, అందుకు భిన్నంగా ప్రధాని మోడీ తన ట్వీట్లలో హోం మంత్రిని వెనకేసుకొచ్చారు. ఎప్పటిలాగే కాంగ్రెస్ మీద మండిపడ్డారు. బీజేపీ అహంభావ ధోరణికి, అంబేద్కర్‌పై వారికున్న ద్వేషానికి అమిత్ షా వ్యాఖ్యలు అద్దం పట్టాయని ఖర్గే మండిపడ్డారు. అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి ఏమాత్రం గౌరవం ఇవ్వొద్దని మనుస్మృతి సిద్ధాంతాన్ని ఆచరించే బీజేపీ, ఆరెస్సెస్ నిర్ణయించుకున్నాయని ఆరోపించారు. మనుస్మృతికి చోటివ్వలేదంటూ రాజ్యాంగ ప్రతిని, అంబేద్కర్ దిష్టి బొమ్మలను తగలబెట్టిన చరిత్ర బీజేపీది అని ఆరోపించారు. ఉభయ సభలు వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలన్నీ అమిత్ షా వ్యాఖ్యలపై ఆందోళనకు దిగాయి. నేతలంతా నల్లజెండాలు, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు తృణమూల్, ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, శివసేన (యూబీటీ), వామపక్షాల నేతలు పాల్గొన్నారు. అమిత్ షా ఇలాగే మాట్లాడితే దేశమంతటా అగ్గి రాజుకుంటుందని ఖర్గే హెచ్చరించారు. కాగా, అమిషా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది కాంగ్రెస్. అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లోని తమ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టింది. మరోవైపు, తన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని అమిత్ షా వివరణ ఇచ్చారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే బీజేపీ నేతలు ఏ రేంజ్ లో రాజకీయ దుమారం లేపేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏ మాట్లాడినా అందులోంచి ఏదో ఒక మాటను పట్టుకుని నానా యాగీ చేసిన చరిత్ర బీజేపీ కి లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించిందే అనుకుందాం..ఇలాంటి రాజకీయాలు మొదలు పెట్టిందే బీజేపే అంటే కాదనగలమా? కనుక, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే అవకాశం కోసమే చూస్తుంది. ఇప్పుడు విపక్షాలు అదే పని చేస్తున్నాయి. అంబేద్కర్ విషయంలో గతంలో నెహ్రూ హయాంలో ఏం జరిగిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ ప్రజలకు ఇప్పుడు జరుగుతున్నది మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని బీజేపీ పెద్దలు గుర్తించాలి. ఏదేమైనా సున్నితమైన అంశంపై మాట్లాడే సందర్భంలో కేంద్రం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా విపక్షాల విమర్శలు, ఆరోపణలను ప్రధానీ, హోం మంత్రి ఏ మాత్రం పట్టించుకోరనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. మణిపూర్ అల్లర్ల పైనే ప్రధాని చాలా కాలం వరకు స్పందించలేదు. మొక్కుడి స్టేట్ మెంట్ ఇచ్చి సరిపెట్టారు. అలాంటి మోడీ కూడా ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఇక అమిత్ షా ఏకంగా మీడియా ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. దీనిని బట్టి విషయం ఎంత సున్నితమైనదో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే విషయం రాజ్యాంగ రచయిత కు సంబంధించినది కాబట్టి. దేశంలోని వర్గాలు పూజ్యనీయులుగా చూడాల్సిన వ్యక్తి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఇదే ఎజెండా. అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని చెప్పి విమర్శలు చేయడం. దళిత నేతలతో ఉద్యమాలు చేయించడం. అయినా అమిత్ షా వంటి నేతకు అంబేద్కర్ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే రాజకీయం ఎలా ఉంటుందో తెలియదా.. తెలిసి కూడా మాట్లాడతారా?.

# పార్లమెంట్ వద్ద గందరగోళం

## బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల తోపులాట

- ఇద్దరు బీజేపీ ఎంపీలకు గాయాలు
- చికిత్స కోసం దవాఖానకు తరలింపు
- రాహుల్‌గాంధీ నెట్టేశారని ఆరోపణలు
- మమ్మల్ని పార్లమెంటులోనికి వెళ్లనీయలేదు: రాహుల్



**న్యూఢిల్లీ, డిసెంబర్19 :** పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బీజేపీ ఎంపీలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేద్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

# రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ


**న్యూఢిల్లీ,డిసెంబర్ 19 :** పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్‌ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది.

### రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు

పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్‌ని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.



## బీజేపీ ఎంపీలు తోయడం వల్లే కిందపడిపోయా : మల్లిఖార్జున్‌ఖర్గే



**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 :** పార్లమెంట్ ఆవరణలో గురువారం బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగింది. ఆ ఘటనలో బీజేపీ ఎంపీలు గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే బీజేపీ ఎంపీలు నెట్టివేయడం వల్ల.. తాను కూడా కింద కూలినట్లు కాంగ్రెస్ ఎంపీ, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. బీజేపీ ఎంపీలు మకర ద్వారం వద్ద తనపై భౌతిక దాడి చేసినట్లు ఆరోపించారు. ఆ సమయంలో తన మోకాళ్లకు గాయమైనట్లు పేర్కొన్నారు. ఆ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టాలని ఆయన స్పీకర్‌ను కోరారు.

### అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా

## బ్లూ దుస్తులతో కాంగ్రెస్ నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. అంబేద్కర్‌తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్‌కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రాజ్యసభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు.





# ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

- డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ
- దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

**ముంబయి, డిసెంబర్ 19:** మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కోంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
20 డిసెంబర్
2024





# టీమిండియా బ్యాక్ బోన్ అశ్విన్

- అశ్విన్ అంకితభావంగల క్రికెటర్
- సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్



టీమిండియా దశాబ్దాల పాటు క్రికెట్ ను శాసించిందంటే దానికి ప్రధాన కారణం స్పిన్ బౌలింగ్. బిషన్ సింగ్ బేడీ, దిలీప్ జోషీ, శివరామకృష్ణన్, అనిల్ కుంబ్లే, హర్భజన్ వంటి దిగ్గజ భారత స్పిన్నర్ల వారసత్వాన్న కొనసాగించే బాధ్యత రవిచంద్రన్ అశ్విన్ పై పడింది. భారత జట్టు వెన్నుముకగా నిలిచి ఎన్నో చిరస్మరణీయ విజయాల్లో అశ్విన్ కీలక పాత్ర పోషించాడు. అశ్విన్ 106 టెస్టులు, 116 వన్డేలు, 65 20లు ఆడారు. టెస్టుల్లో 537, వన్డేల్లో 156, 20లో 72 వికెట్లు తీశారు. అశ్విన్ 2010లో శ్రీలంకపై వన్డేల్లో, 2011లో వెస్టిండీస్ తో టెస్టుల్లో అరంగ్రేటం చేశారు. ఆడిలైడ్ లో అశ్విన్ తన చివరి టెస్టు మ్యాచ్ ఆడారు. టెస్టుల్లో 6 సెంచరీలు,14 హాఫ్ సెంచరీలతో 3503 పరుగులు చేశారు. ఆల్ రౌండర్ గా జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి అశ్విన్ జట్టు కోసం వంద శాతం కష్టపడేవాడు. 2021లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా... ఆస్ట్రేలియాతో భారత్ తలపడింది. ఆ మ్యాచులో అయిదురోజు టీమిండియా గెలవాలంటే 407 పరుగులు చేయాలి. అది చాలా కష్టం. డ్రా చేయాలన్నా టీమిండియాకు తలకు మించిన భారమే. అయితే టీమిండియా అద్భుతంగా పోరాడింది. ఆసీస్ జట్టు విజయానికి అడ్డుకట్ట వేసింది. ఈ మ్యాచ్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్న వేళ.. విపరీతమైన వెన్ను నొప్పిలోనూ అశ్విన్ అద్భుత పోరాటంతో భారత జట్టును ఓడిపోకుండా కాపాడాడు. అశ్విన్ విపరీతమైన నొప్పితో పడుకున్నాడని.. ఉదయం లేచి కనీసం నిటారుగా కూడా నిలపడలేకపోయాడని.. అలాంటిది ఆట అంత అద్భుతంగా ఎలా ఆడగలిగాడో తనకు అర్థం కాలేదని ఆశ్విన్ భార్య చెప్పడం.. అశ్విన్ కు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో చెప్తుంది. కనీసం కిందకు వంగి షూ లేసులు కూడా కట్టుకోలేకపోయిన అశ్విన్ అ మ్యాచులో సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్ ను డ్రా చేశాడు. ఇలాంటి ఎన్నో ఇన్నింగ్సులను అశ్విన్ ఆడాడు. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి వంద శాతం ప్రదర్శన ఇచ్చాడు. ఎన్నో రికార్డులను పాదాక్రాంతం చేశాడు. తాను ఎందుకు ప్రత్యేకమైన ఆటగాడినో ప్రతీసారి చాటి చెప్పాడు. ఒక మ్యాచులో విఫలమై తనపై తీవ్ర విమర్శలు వచ్చినా... తర్వాతి మ్యాచులో బంతితోనే దానికి సమాధానం చెప్పేవాడు. అందుకే అశ్విన్.. ఓ క్రికెట్ లెజెండ్.అశ్విన్ తన కెరీర్ లో 268 మంది లెఫ్ట్ హ్యాండర్లను అవుట్ చేశాడు. లెఫ్టాండర్లు క్రీజులో ఉంటే అశ్విన్ ఇక ఆగడు. బంతిని గింగరాలు తిప్పుతూ.. వికెట్లను గిరాటేస్తూ పెవిలియన్ కు పంపుతాడు. 2011/12లో వెస్టిండీస్‌తో జరిగిన అరంగేట్ర సిరీస్‌లో 22 వికెట్లు తీయడం ద్వారా అశ్విన్ తన కెరీర్‌లో అద్భుతంగా ఆరంభించాడు. 2015 నుంచి 2021 సీజన్ మధ్య, అతను ఆసియాలో 20.88, ఇంగ్లాండ్‌లో 27.00, ఆస్ట్రేలియాలో 27.50, వెస్టిండీస్‌లో 23.17 సగటుతో వికెట్లను తీశాడు. ఆ సమయంలో మరే బౌలర్ ఈ సగటుతో వికెట్లను తీయలేదు. 2016/17 సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్ తో చెలరేగిపోయాడు. కేవలం నాలుగు సిరీసుల్లో 13 టెస్టు మ్యాచులు ఆడి 82 వికెట్లు సాధించాడు – టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ 13 టెస్టుల్లో 4430 డెలివరీలు వేశాడు. వీటిలో భారత్ 10 టెస్టుల్లో భారత్ గెలిచింది. అశ్విన్ టీమిండియాకు ఎంత కీలకమైన ఆటగాడో చెప్పేందుకు ఇంతకంటే ఎక్కువ గణాంకాలు అవసరం లేదు. అశ్విన్ 537 టెస్ట్ వికెట్లలో 383 స్వదేశంలోనే వచ్చాయి. మురళీధరన్ (493), జేమ్స్ ఆండర్సన్ (438), స్టువర్ట్ బోర్డ్ (398) తర్వాత స్వదేశంలో ఎక్కువ వికెట్లు తీసిన నాలుగో బౌలర్ గా అశ్విన్ నిలిచాడు.

# గంభీర్ వల్లే అశ్విన్ రిటైర్మెంట్..?

## వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చి అశ్విన్‌కు చెక్
## సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం అశ్విన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు.కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న అశ్విన్.. అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. సిరీస్ మధ్యలోనే అశ్విన్ ఇలా రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాకుండా అనేక సందేహాలకు దారి తీసింది. అసలు ఇంత సడెన్‌గా అశ్విన్ రిటైర్మెంట్ తీసుకోవడానికి గల కారణాలు ఏంటని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ జరుగుతోంది. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టడంతోనే అశ్విన్ కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చి గంభీర్.. అశ్విన్‌కు చెక్ పెట్టాడని, మిగిలిన సీనియర్ ఆటగాళ్లు కూడా అశ్విన్ బాటలో నడిచే సమయం ఎంతో దూరంలో లేదని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. న్యూజిలాండ్‌తో మూడు టెస్టల సిరీస్‌లో అశ్విన్ తడబడగా.. గంభీర్ సడన్‌గా వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చాడు. అతను వచ్చిన అవకాశాలను అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్‌కు బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉండటంతో అశ్విన్ వెనకబడిపోయాడు. పెర్త్ టెస్ట్ వేదికగా అశ్విన్, జడేజాలను కాదని సుందర్‌కు అవకాశం ఇచ్చారు. తద్వారా అశ్విన్ స్థానాన్ని సుందర్ భర్తీ చేయగలడనే సంకేతాన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ ఇచ్చింది. పింక్ బాల్ టెస్ట్‌లో అశ్విన్‌కు అవకాశం కల్పించినా.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. మూడో టెస్ట్‌లో అతని స్థానంలో వచ్చిన జడేజా అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియాకు ఓటమి తప్పించాడు. ఈ ప్రదర్శనతో చివరి రెండు టెస్ట్‌ల్లో జడేజాను పక్కనపెట్టలేని పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా ఇప్పట్లో స్వదేశంలో టెస్ట్ సిరీస్‌లు లేవు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతోనే డబ్ల్యూటీసీ 2023-2025లో భారత మ్యాచ్‌లు ముగుస్తాయి. వచ్చే డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్.. ఇంగ్లండ్ పర్యటనతో ప్రారంభం కానుంది. అప్పటి వరకు భారత జట్టుకు దూరంగా ఉండి మళ్లీ ఎంపికవ్వలేని పరిస్థితి తెచ్చుకోవడం కంటే జట్టులో ఉన్నప్పుడే రిటైర్మెంట్ ప్రకటించడం ఉత్తమమని అశ్విన్ భావించినట్లు అర్థమవుతోంది.

# భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికలపైనే..

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణపై ఐసీసీ కీలక ప్రకటన

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణకు సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కీలక ప్రకటన చేసింది. అప్‌కమింగ్(2024-2027) ఐసీసీ టోర్నీల్లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికగానే జరుగుతాయని పేర్కొంది. పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి నుంచి ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీతోనే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. భారత్ వేదికగా జరిగే మహిళల వన్డే ప్రపంచకప్ 2025, పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని పేర్కొంది. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించినందుకు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2028 ఆతిథ్య హక్కులను రివార్డ్‌గా ఇచ్చినట్లు తెలిపింది. 2029-2031 మధ్య జరిగే ఐసీసీ మహిళల టోర్నీని ఆస్ట్రేలియా నిర్వహిస్తదని పేర్కొంది . పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్‌ను అతి త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. 2017లో చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగ్గా.. ఫైనల్లో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్‌తో పాటు మొత్తం 8 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించిన తటస్థ వేదిక ఏంటో ఐసీసీ వెల్లడించలేదు.దుబాయ్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ షెడ్యూల్‌ను ఇప్పటికే ప్రకటించాల్సి ఉంది. కానీ భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా ఐసీసీ వాయిదా వేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ.. ఐసీసీని కోరింది.తమ ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించేందుకు మొదట్లో పీసీబీ అంగీకరించలేదు. తమకు తీవ్ర నష్టం జరుగుతోందని వాదించింది. కానీ ఐసీసీ గట్టిగా వాదించడంతో తమకు నష్ట పరిహారంతో పాటు భారత్ వేదికగా జరిగే టోర్నీల్లో తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌కు భారత్ అంగీకరించలేదు. కానీ సుదీర్ఘ చర్చలు, సమావేశాల అనంతరం ఐసీసీ తుది నిర్ణయం తీసుకుంది.



# హైబ్రిడ్ మోడల్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ

ఎట్టకేలకు ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యంపై అనిశ్చితి వీడింది. భారత్ కోరినట్లుగా హైబ్రిడ్ మోడల్‌లోనే టోర్నీ జరగనుంది. ఈ విషయాన్ని ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. 2024-27 మధ్య ఐసీసీ ఈవెంట్లలో టీమ్‌ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌లు (భారత్, పాకిస్థాన్‌లో ఎక్కడ జరిగిన) తటస్థ వేదికలోనే నిర్వహిస్తారు. 2025 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ (భారత్), 2026 టీ20 ప్రపంచ కప్ (భారత్, శ్రీలంక)లో జరగనున్నాయి. ఈ టోర్నీల కోసం పాకిస్థాన్ జట్టు భారత్‌లో పర్యటించదు. తటస్థ వేదికలో పాక్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. 2028 టీ20 ప్రపంచ కప్ ఆతిథ్య హక్కులను పాక్ దక్కించుకుంది. ఈ టోర్నీకి కూడా హైబ్రిడ్ మోడల్ నిబంధన వర్తిస్తుంది.2025 ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను త్వరలో ఖరారు చేస్తామని ఐసీసీ తెలిపింది. భద్రతా కారణాల దృష్ట్యా పాక్‌లో పర్యటించబోమని ఐసీసీకి భారత్ తేల్చిచెప్పింది. టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని కోరింది. తొలుత ఈ ప్రతిపాదనకు అంగీకరించని పాక్.. తర్వాత వెనక్కి తగ్గింది. కానీ, భారత్ ఆతిథ్యం ఇచ్చే ఐసీసీ టోర్నీల్లో తాము మ్యాచ్ ఆడే వేదికలను హైబ్రిడ్ పద్ధతిలో ఏర్పాటు చేయాలని షరతు పెట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఐసీసీ తాజా ప్రకటన చేసింది.




# ఆసీస్ మీడియాపై కోహ్లీ గుస్సా

ఆస్ట్రేలియన్ మీడియాతో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గొడవ పడ్డాడు. మెల్ బర్న్ ఎయిర్‌పోర్టులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా విలేకరులపై కోపానికి వచ్చిన కోహ్లీ.. తర్వాత జరిగింది తెలుసుకుని కూలయ్యాడు. నిజానికి బ్రిస్బేన్‌లో మూడో టెస్టు జరిగిన తర్వాత టీమిండియా నాలుగో టెస్టు వేదికైన మెల్ బోర్న్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్‌ను అప్పటికే ఆసీస్ మీడియా ఇంటర్వ్యూ చేస్తోంది. ఎప్పుడైతే కోహ్లీ తన కుటుంబంతో ఎయిర్‌పోర్టులోకి వచ్చాడో ఆసీస్ మీడియా ఫోకస్ అంతా కోహ్లీ ఫ్యామిలీపైకి షిఫ్టయ్యింది. ఇది గమనించిన కోహ్లీ.. మీడియా పర్సన్ వద్దకొచ్చి మాటల యుద్ధానికి దిగాడు. స్టార్ క్రికెటర్ అయిన కారణంగా ఇప్పటికే భారత్‌తో సహా కొన్ని దేశాల్లో కోహ్లీ ప్రైవసీ అన్నది లేకుండా పోతోంది. చాలాచోట్ల తను ఎంటరైన వెంటనే కెమేరాలను క్లిక్ మనిపిస్తూ గుమిగూడటం సహజంగా మారింది. దీంతో తన కుటుంబ సభ్యులు ముఖ్యంగా తన పిల్లలైన వామిక, అకాయ్‌లకు ప్రైవసీ కల్పించాలనే ఉద్దేశంతో వాళ్ల ఫొటోలు బయటకు రాకుండా కోహ్లీ జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. వాళ్లతో ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నప్పటికీ, ఫేసులను కవర్ చేస్తూ కేర్ తీసుకుంటున్నాడు. అయితే ఎన్నిసార్లు జాగ్రత్త వహించినా, తన అనుమతి లేకుండా పిల్లల ఫొటోలు మీడియాలో తీసుకోవడంపై కోహ్లీకి అభ్యంతరం ఉంది. ఈ నేపథ్యంలో మెల్ బోర్న్ ఎయిర్‌పోర్టులో మీడియాపై కోహ్లీ గుస్సాకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే మీడియా దగ్గరున్న ఫుటేజీని పరిశీలించిన తర్వాత కోహ్లీ కూలయ్యాడని తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో మీడియా తన పిల్లల ఫొటోలు తీసుకోలేదని కోహ్లీ.. ఫుటేజీని పరిశీలించిన తర్వాత నిర్ణయానికొచ్చాడు. ఆ తర్వాత అక్కడున్న మీడియా వాళ్లకు షేక్ హ్యాండిచ్చి వివాదానికి ముగింపు పలికాడు. ప్రస్తుతం ఈ వివాదం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. వివాదానికి సంబంధించిన ఫుటేజీని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో కోహ్లీ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు మూడు టెస్టులాడిన ఈ వెటరన్.. ఐదు ఇన్నింగ్స్‌లో ఒక్క సెంచరీ మాత్రమే సాధించగా, మిగతా నాలుగు ఇన్నింగ్స్‌లో విఫలమయ్యాడు. అంతకుముందు కూడా కివీస్ సిరిస్‌లో తేలిపోయాడు. దీంతో మిగతా రెండు టెస్టుల్లో సత్తా చాటాలనే ఒత్తిడి కోహ్లీపై ఉంది. ముఖ్యంగా తనను ఇబ్బంది పెడుతున్న ఆఫ్ స్టంప్ బలహీనతను అధిగమనించాలని మాజీలు కూడా కోహ్లీకి సూచిస్తున్నారు. ఇక నాలుగో టెస్టుకు దాదాపు వారం రోజుల గ్యాప్ వచ్చిన క్రమంలో మరింత బాగా ఫోకస్ పెంచి సత్తా చాటాలని కోహ్లీ భావిస్తున్నాడు. ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను 295 పరుగులతో భారత్ కైవసం చేసుకోగా, రెండోటెస్టును పది వికెట్లతో ఆసీస్ నెగ్గింది. వర్షం కారణంగా మూడో టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో సిరీస్‌లో 1-1తో ఇరుజట్లు సమంగా ఉన్నాయి. ఈనెల 26 నుంచి మెల్ బోర్న్‌లో నాలుగోదైన బాక్సింగ్ డే టెస్టు జరుగుతుంది.

# వన్డేల్లో భారత్‌కి ఈ ఏడాది అస్సలు కలిసి రాలేదు



గతేడాది వన్డే ప్రపంచకప్ లో భారత్ డామినేషన్ ఎలా ఉందో చూశాం. సొంతగడ్డపై జరిగిన ఈ మెగాటోర్నీలో లీగ్ దశ, సెమీస్ తో సహా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్ కు చేరిపోయింది. ఫైనల్లో ఓడిపోయింది, అది వేరే సంగతి అనుకోండి. అయితే ఈ ఏడాది మాత్రం వన్డేల్లో భారత్ కు అస్సలు కలిసి రాలేదు. 1979 తర్వాత ఒక్క వన్డే మ్యాచ్ కూడా గెలవకుండా సంవత్సరాన్ని ముగించడం భారత్ కు ఇది తొలిసారి కావడం విశేషం. 1979 కంటే ముందు 1974, 76లలో కూడా ఒక్క సింగిల్ మ్యాచ్ గెలవకుండా ఉంది. కానీ 79 తర్వాత దాదాపు 45 సంవత్సరాల తర్వాత ఇలా జరగడం భారత అభిమానులకు నిరాశకు గురి చేసింది. నిజానికి ఈ ఏడాది భారత్ అసలు వన్డేలు ఎక్కువగా ఆడలేదు. కేవలం ఒక్క జట్టుతో అది మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ మాత్రమే ఆడింది. ఈ ఏడాది సెకండ్ హాఫ్ లో లంక పర్యటనకు వెళ్లిన భారత్ అక్కడ మూడేసి టీ20ల, వన్డేల సిరీస్ ను ఆడింది. అయితే టీ20 సిరీస్ ని కంఫర్టబుల్ గా గెలుచుకున్న భారత్ , వన్డేలలో మాత్రం తేలిపోయింది. కోచ్ గా గౌతం గంభీర్ కిదే తొలి వన్డే సిరిస్ అసైన్మెంట్. కొలంబోలో జరిగిన మ్యాచ్ ను భారత్ టై చేసుకుంది. ఒక దశలో 14 బంతుల్లో 1 పరుగు చేస్తే గెలుస్తుందనే స్థితిలో ఆలౌట్ అయ్యింది. దీంతో మ్యాచ్ టై అయిపోయింది. ఆ తర్వాత రెండు వన్డేల్లోనూ భారత్ తేలిపోయింది. కోచ్ సనత్ జయసూర్య సారథ్యంలో సొంతగడ్డ అనుకూలతను బాగా వంటబట్టించుకున్న లంక.. భారత్ ను మట్టికరిపించి సిరీస్ ను కైవసం చేసుకుంది. రెండో వన్డేలో 32 పరుగులతో ఓడిన టీమిండియా.. మూడో వన్డేలోనైతే 110 పరుగులతో ఘోరంగా ఓడిపోయింది. దీంతో 1997 తర్వాత లంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయిన బ్యాడ్ నేమ్ మూటగట్టుకుంది. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోకుండా రికార్డు మెయింటేన్ చేసిన భారత్ జోరుకు ఈ ఏడాదే కళ్లెం పడింది. అండర్ డాగ్స్ గా బరిలోకి దిగిన కివీస్.. మూడు మ్యాచ్ ల టెస్టు సిరీస్ ను 3-0తో కైవసం చేసుకుంది. దాదాపు 12 సంవత్సరాల తర్వాత సొంతగడ్డపై భారత్.. టెస్టు సిరీస్ ఓడిపోయింది. ఇది కూడా భారత అభిమానులను కలిచి వేసింది. అయితే టీ20లో మాత్రం అద్భుతాలు చేసింది. 2007 తర్వాత టీ20 ప్రపంచకప్పు భారత్ సాధించింది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత కప్పును సాధించి, ఈ కప్పును గెలుపొందిన రెండో జట్టుగా వెస్టిండీస్, ఇంగ్లాండ్ సరసన చేరింది. అయతే టీ20ల నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించి ఫ్యాన్స్ కు షాకిచ్చారు. ఏదేమైనా 2024 క్రికెట్లో భారత అభిమానులకు ఉగాది పచ్చడిలా తీపి, చేదు కలయికగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News






## అలాంటి అబ్బాయి కావాలి : రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉంది. 'పుష్ప-2' విజయోత్సాహంలో ఉన్న ఈ భామ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన లైఫ్‌లోకి రాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరించింది. జీవితంలోని ప్రతీ మలుపులో అతను తోడుండాలని, కష్టసమయంలో అండగా నిలబడాలని, అన్నివేళల్లో భద్రతనివ్వాలని చెప్పింది. రష్మిక మందన్న మాట్లాడుతూ 'స్త్రీ పురుష సంబంధాల్లో పరస్పర గౌరవం, నమ్మకం చాలా ముఖ్యమైన అంశాలు. ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉంటే జీవితాంతం కలిసి ఉండొచ్చు. కోపతాపాలకు దూరంగా అర్థం చేసుకునే సహృదయత కలిగి ఉండాలి. అలాంటి అబ్బాయే కావాలనుకుంటున్నా' అని చెప్పింది. జీవితానికి తప్పకుండా ఓ తోడు అవసరమని, మన కష్టాలను పంచుకునే వారు లేని జీవితాన్ని ఊహించలేమని రష్మిక మందన్న అభిప్రాయపడింది. ప్రస్తుతం ఆమె 'ది గర్ల్‌ఫ్రెండ్' 'రెయిన్‌బో' 'సికందర్' 'ఛావా' 'కుబేర' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

## అది 'ది రాజాసాబ్' లీక్డ్ ఫొటో కాదు: నిధి అగర్వాల్

సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన తన ఫొటోని ఉద్దేశించి స్పష్టత ఇచ్చారు నటి నిధి అగర్వాల్. అది 'ది రాజా సాబ్' చిత్రానికి సంబంధించిన లీక్డ్ ఫొటో అంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆమె క్లారిటీ ఇచ్చారు. ఆ ఫొటోకు, ఈ చిత్రానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. "అది 'ది రాజా సాబ్' లీక్డ్ ఫొటో కాదు. ఇటీవల నేను చేసిన ఒక యాడ్ షూట్ ఫొటో ఇది. సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌లను త్వరలోనే మీకు ఇస్తాం. నన్ను నమ్మండి. మీ ఎదురుచూపులకు తగిన విలువ లభిస్తుంది" అని ఆమె పేర్కొన్నారు. ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తోన్న చిత్రం 'ది రాజా సాబ్'. హారర్, రొమాంటిక్ కామెడీ నేపథ్యంతో రూపొందుతున్న ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లు. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ పోషించని రెండు భిన్న కోణాలున్న పాత్రలో సందడి చేయనున్నారు. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా విజువల్స్‌ను ఇటీవల నిర్మాత భూషణ్‌కుమార్ చూశారు. కొన్ని రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ది రాజాసాబ్'లోని కొన్ని సీన్స్.. హాలీవుడ్ మూవీ 'హ్యారీపోటర్'ను తలపించేలా ఉన్నాయంటూ సినిమాపై ఆసక్తి పెరిగేలా చేశారు. 'ది రాజా సాబ్'తోపాటు 'హరి హర వీరమల్లు' కోసం నిధి అగర్వాల్ వర్క్ చేస్తున్నారు. ఈ రెండు చిత్రాల్లో భాగం కావడం ఆనందంగా ఉందని ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.



## చూపు తిప్పనివ్వని ప్రగ్యా

కంచె సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్‌కు జోడీగా ఆ సినిమాలో నటించిన ప్రగ్యా జైస్వాల్ అందంతో పాటు అభినయంతో అలరించింది. ఆ సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ టాలీవుడ్‌లో బిజీ కావడం కన్ఫర్మ్ అని అంతా అనుకున్నారు. కానీ అదృష్టం కలిసి రాలేదు. గత పదేళ్లుగా ఈ అమ్మడు అడపా దడపా సినిమాలతోనే కెరీర్‌ను నెట్టుకు వస్తుంది. హిట్ పడ్డా కెరీర్ మలుపు తిరగడం లేదు. స్పీడ్ అందుకోకుండా మెల్లగా ఈ అమ్మడి సినీ కెరీర్ సాగుతూనే ఉంది. దశాబ్ద కాలంగా పెద్దగా ఆఫర్లు లేకున్నా ఇండస్ట్రీలో కొనసాగుతుంది అంటే కారణం ఆమె అందం అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో ప్రగ్యా రెగ్యులర్‌గా తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. తాజాగా మరోసారి ఎల్లో చీర కట్టు ఫోటోలతో మెరిసింది. అందమైన ప్రగ్యా చీర కట్టులో మరింత అందంగా ఉ ంటుంది అనే విషయం గతంలోనే వెల్లడి అయింది. ఇప్పుడు ఆ విషయం మరోసారి నిరూపితం అయ్యింది అంటూ సోషల్ మీడియాలో ఈ ఫోటోలకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రగ్యా అందమైన ఫోటోను చూస్తూ ఉంటే చూపు తిప్పుకోలేక పోతున్నామని అంటున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986